RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా అర్హ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి148 పేజీలు 04గురువారం13నవంబర్2025

# పేద కుటుంబానికి సొంతింటి కలనెరవేరబోతుంది



మన సాక్షి గొంతుక డెస్క్ సొంతిల్లులేని ప్రతి పేద కుటుంబాన్నీ ఆదుకుంటామని సీఎం చంద్రబాబు చెప్పారు. 2029 నాటికి.. రాష్ట్రంలో ఉన్న పేదలను గుర్తించి.. వారికి సొంతగా ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను స్వయంగా తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# సివిల్స్ విజేతలకు రూ. లక్ష ప్రోత్సాహకం



మన సాక్షి గొంతుక డెస్క్ సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాల్లో ఎంపికైన తెలంగాణ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. 43 మందికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద రూ.లక్ష ఇస్తామని ప్రకటించారు. విజేతలు ఇంటర్వ్యూలకు సన్నద్ధం కావడానికి ఈ ప్రోత్సాహకం ఇస్తున్నామన్నారు.



# ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు-2025 కౌంట్‌డౌన్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన తెలుగు టెక్నాలజీ నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఆధునిక మార్పులకు దారితీస్తున్నారని చెప్పారు. డబ్ల్యూటీఐటీసీ 2025 దుబాయ్ కాన్ఫరెన్స్ మన గ్లోబల్ ప్రతిభ, ఇన్నోవేషన్, కలబోరేషన్‌కు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన మేడారం అభివృద్ధి పనులు..


మన సాక్షి గొంతుక డెస్క్ ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని మంత్రులు అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమీక్షిస్తారని అన్నారు. ఎంత ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మ వార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న జాతరను విజయవంతం చేస్తామన్నారు.





# డబుల్ ఇంజన్ కాదు బుల్లెట్ ట్రైన్ సర్కార్

మన సాక్షి గొంతుక డెస్క్ దేశంలో ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్' ప్రభుత్వం ఉందని, ఇక్కడ 'నమో' పాలన సాగుతోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.నమో' అంటే కేవలం ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే కాదని... నమో అంటే 'నాయుడు గారు, మోదీ గారు' అని ఆయన సరికొత్త నిర్వచనం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వం, ప్రధాని మోదీ గారి దార్శనికతతో ఏపీ అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఆయన స్పష్టం చేశారు.



# కొండెక్కిన కోడిగుడ్డు..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ వ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ మాసం వరకు బర్డ్ ఫ్లూ వ్యాధితో వేలాది కోళ్లు చనిపోయాయి. కొత్తగా లేయర్స్ కోడిపిల్లలను తెచ్చి ఫారాల్లో పెంచలేదు. దీంతో సరఫరా తగ్గినట్లు తెలుస్తున్నది. సహజంగా చలికాలంలో కోడిగుడ్ల వినియోగం 20 నుంచి 30 శాతం పెరుగుతుంది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రొడక్షన్ తగ్గడంతో రేట్లు పెరిగాయి. కోళ్ల రైతులు ఒకో గుడ్డును రూ. 5.55 కు వ్యాపారులకు విక్రయిస్తుండగా, వారు రవాణా ఖర్చులతో కలిపి రూ. 6కు కిరాణా షాపుల వ్యాపారులకు విక్రయిస్తున్నారు. బహిరంగ మారెట్లోకి వచ్చే సరికి ఒకో గుడ్డు రూ. 6.50 నుంచి రూ. 7కు విక్రయిస్తున్నారు.



# ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం.

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం. దాడులకు సూత్రధారులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ప్రధాని మోదీ ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.దాడులకు సూత్రధారులను పట్టుకొని కఠినంగా శిక్షిస్తామన్నారు. మరోవైపు జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. 200 ప్రాంతాల్లో సైన్యం సోదాలు నిర్వహించింది. ఈ రోజు నిర్వహించిన కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.



## ఓయో లాడ్జ్ నిర్వాహకులతో డిసిపి రష్మీ పెరుమాళ్ సమావేశం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 12 హైదరాబాద్ జంట నగరాలవ్యాప్తంగా ఉన్న ఓయో లాడ్జ్ నిర్వాహకులతో సికింద్రాబాద్ డిసిపి రష్మీ పెరుమాళ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ లాడ్జ్ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నియమావళి నిబంధనలు పాటించాలని నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. లాడ్జిలకు వచ్చే కస్టమర్ల పూర్తి చిరునామా ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని ఫోన్ నెంబర్ తో సహా రిజిస్టర్ లో నమోదు చేయాలని లాడ్జిలకు ఎవరెవరు వస్తున్నారు ఎవరు పోతున్నారో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పోలీసులకు సహకరించాలని ఆమె నిర్వాహకుల కు తెలిపారు. ఏ వ్యక్తి పైన అనుమానం కలిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె వారికి సూచించారు.ఒకవేళ పోలీసు నిబంధనలు పాటించకపోతే లాడ్జి నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికాలతో పాటు లాడ్జి ఓయో నిర్వాహకులు పాల్గొన్నారు.

## అధిక మెజార్టీతో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 12 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రజలు మొత్తం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని జూబ్లీహిల్స్ లో అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం తధ్యమని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలపై ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని మంత్రి మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు వాదన చేస్తున్నారని ఆయన అన్నారు. సర్వేలు మొత్తం కాంగ్రెస్ పార్టీ గెలవడం తధ్యమని చూపించడంతో దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్ పార్టీ ఉందని ఆయన ఎద్దేవ చేశారు. బి ఆర్ ఎస్ ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ఆయన అన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బోధన్ ఎమ్మెల్యే కుమారుడు ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు (క్యాబినెట్ హోదా) బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కుమారుడు రజిత్ రెడ్డి, కీర్తి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కుమారుడిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రమోద్, కమిటీ సభ్యులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన వెంకట మాధవ రావు



జగిత్యాల జిల్లా నవంబర్ 12 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్ )గొల్లపెల్లి మండలంచిల్వాకోడూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చందోలి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ చైర్మన్ గందె వెంకట మాధవ్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ రేవెల్ల సత్యనారాయణ డైరెక్టర్లు శికినికాతం నాగయ్య, నక్క కొమురయ్య, ఏఎంసి డైరెక్టర్ రాజయ్య, మాజీ ఎంపీటీసీ లు మహబూబ్, దాసరి తిరుపతి, గ్రామస్తులు తొట్ల లక్ష్మిరాజం,కూన మొండయ్య, చెన్నయ్య, కనకయ్య,కూన రాజేందర్, మజ్జు,రైతు సోదరులు కార్యదర్శి ఎండి.హఫీజ్ పాషా, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో కల్లోలితంగా భారత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 12 హైదరాబాద్ 11 ఏళ్ల నరేంద్ర మోడీ పరిపాలనలో 68 ఉగ్రదాడులు జరిగి భారతదేశం అల్లకల్లోలంగా మారిందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు.బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ ప్రజా సంఘాల ముఖ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు జరిగిన ప్రతిసారి మరియు వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న శాసనసభ ఎన్నికలు జరిగే సందర్భంలో దేశవ్యాప్తంగా ఉగ్రవాద దాడులు జరగటం అందులో ముస్లిమ్స్ మాత్రమే పాల్గొనడం యాదృచ్ఛిక మా తాత్కాలికమా అర్థం కావడం లేదని బీహార్ ఎన్నికల కంటే ఒకరోజు ముందు ఢిల్లీలో ఉగ్రవాద పేలుళ్ళ జరగడం అనుమానానికి తావిస్తోందని గతంలో పహల్గం దాడిలో పాల్గొన్న వారిని ఎవరిని వదిలిపెట్టె ప్రసక్తే లేదని భూమి అంచుల్లో ఎక్కడ దాక్కున్నా వెతికి మరీ పట్టుకుంటామని ప్రధానమంత్రి. కేంద్ర హోంశాఖ మంత్రి ఉత్తర ప్రగల్బాలు పలికారని ఈరోజు వరకు ఒక్కడిని కూడా పట్టుకోలేకపోయారని కారణం ఏమిటో ప్రతి భారతీయుడు ఆలోచన చేయాలని ఎన్నికల సందర్భంలోనే ఎందుకు ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయో ఆలోచన చేయాలని ఆయన కోరారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉగ్రవాద దాడులు తగ్గిపోయాయి అని ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని ఏరి వేశామని కారు కూతలు కూస్తున్నారని నిజంగా ఉగ్రవాదం సమస్య పోతే 11 ఏండ్లలో 68 దాడులు జరగటం ఏమిటి అని ఎంతో విలువైన భారత వీర జవాన్ల ప్రాణాలు కోల్పోవడం బిజెపి ప్రభుత్వ వైఫల్యం కారణం కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశం లో సూర్యాపేట జిల్లా మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలుకేంద్రాల నిర్వహణ పక్కగా ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం లో విస్తృతంగా పర్యటించి పలు తనిఖీ లు నిర్వహించిన జనగామ జిల్లాకలెక్టర్తమ్మడపల్లి పిఎసిఎస్ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించితేమ శాతం వచ్చిన ధాన్యం ను వెంటనే కొనాలనీ ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకుల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారురిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించని కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయని వారిపై చర్యలకు ఆదేశించారుకేజీవీబీ కి వెళ్లి ముందుగా స్టాఫ్ తో మాట్లాడిమెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారుపదవతరగతికి సంబందించిసిలబస్ ఎంత వరకు వచ్చిందిపరీక్షలకు సంబందించిన యాక్షన్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారువిద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుంది మెనూ ప్రకారమే పెడుతున్నరా అని అడిగారు పీహెచ్ సి ని సందర్శించి ముందుగా స్టాఫ్ హాజరు ను, అలాగే వివిధ రకాల టీకాల,మందుల నిల్వ లను పరిశీలించారుచలి తీవ్రత నేపథ్యంలోఓపి కి వచ్చేప్రతీ ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలనీ సూచించారు పెషేంట్ లతో మాట్లాడి.. పీహెచ్ సి లో అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారుడాక్టర్ లు సమయానికి వస్తున్నారా బాగా చూస్తున్నారాభోజనం ఎలా ఉంటుంది అని రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుతహసీల్దార్ కార్యాలయం నికి వెళ్లిన కలెక్టర్ రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారుఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, సివిల్ సప్లై, మార్కెటింగ్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## గండీడ్ గ్రామ అభివృద్ధి కమిటీ సమగ్ర పర్యవేక్షణ



మన సాక్షి గోంతుక న్యూస్// గండీడ్ ప్రతినిధి :గండీడ్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను గండీడ్ గ్రామ అభివృద్ధి కమిటీ యువజన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల తెలివితేటలు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలంటూ మండల విద్యాధికారి మరియు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.తరువాత తహసీల్దార్ కార్యాలయాన్ని పర్యవేక్షించిన కమిటీ సభ్యులు, అక్కడ డబ్బు ఇవ్వకపోతే పనులు చేయరని, బీద ప్రజల వద్ద నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, కంప్యూటర్ నిర్వహకులను నిలదీశారు. ఇకపై ఇలాంటి అవినీతి ఘటనలు జరగకుండా చూడాలని హెచ్చరించారు. మరలా ఇలాంటి అక్రమాలు జరుగితే జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.తర్వాత గ్రామ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి, గ్రామ అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు, స్వచ్ఛ గ్రామం%–%హరిత గ్రామం కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని అధికారులను కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించి, రాత్రి వేళల్లో సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వైద్యాధికారిని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు ఇద్దరు హాజరుదారులను నియమించాలంటూ జిల్లా వైద్యాధికారికి విజ్ఞప్తి చేశారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ర్యాకం కేశవులు, ఉపాధ్యక్షుడు సురేందర్ గౌడ్, ముఖ్య కార్యదర్శి మొహమ్మద్ బాబ్రీ, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర చారి, కటిక రాజు, కోట్ల మధు, నరేష్, గంగయ్య, శ్రీనివాస్, రాములు, మైపాల్ గౌడ్, రఘు, శీను తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, “గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, విద్యా నాణ్యత, ఆరోగ్య పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాం” అని తెలిపారు.

# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఆగ్రహ దహనం..



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద దాడుల నేపథ్యంలో, ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఉగ్రవాదాన్ని ఖండిస్తూ .యు.ఐ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దగ్ధం చేసే కార్యక్రమం ఈరోజు ఉదయం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ు దేశ భద్రత పట్ల ప్రభుత్వం మరింత దృష్టి సారించాలనీ, నిరపరాధుల రక్తంతో ఆడుకునే ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మరియు ఎన్ఎస్ యు ఐ నాయకులు మెంటం ఉదయ్ రాజ్ గార్లు మాట్లాడుతూ, “దేశం నేడు శాంతి భద్రతల దిశగా వెనుకడుగు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాటల్లోనే ముక్కు సూటిగా ఉండి, ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయడంలో విఫలమవుతోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల ప్రాణాల విలువను గుర్తించి, దేశ భద్రతకు ప్రాధాన్యం ఇస్తుంది” అన్నారు.అలాగే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో ప్రజల భద్రత, సామాజిక ఐక్యత, జాతీయ ఏకతా కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుండి పోరాడుతుందని తెలిపారు..ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశం అభివృద్ధి కన్నా భయం వైపు నడుస్తోందని, ఇలాంటి దాడులు కేవలం అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకార్యకర్తలు నినాదాలు చేస్తూ “ఉగ్రవాదం నశించాలి శాంతి రాజ్యమేలాలి!”,“దేశం మీద దాడి అంటే ప్రజల మీద దాడి!’అని గళమెత్తారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, ఎండీ. ముస్తఫా, గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, కొమ్ము వేణు, దొంత శ్రీను,ధూళికట్ట సతీష్, కుంట సది, పంజ శ్రీను,నాయిని ఓదెలు, మొబీన్, ఆరీఫ్, కనుకుంట్ల అశోక్, మహేష్ సిరిపురం, రాపెల్లి కార్తీక్, అడప కృష్ణ గజబీంకార్ బాబు లతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఊరు కోసం... ఒక్కటై...

**- కోతుల బెడద నుంచి గ్రామస్తులను రక్షించుకునేందుకై...**

మన సాక్షి గొంతు గోదావరిఖనిబుర్ర సది గౌడ్. బూతగడ్డల కుమార్.. అరికాల సతీష్.. తొగరి తిరుపతి.. కలసి ఉమ్మడి కన్నాల గ్రామంలో కోతుల బెడద నుండి రక్షించడానికి కోతులు పట్టే వారిని పిలిపించి వారికి అడ్వాన్సా డబ్బులు ఇచ్చి రేపటినుండి కోతులు పట్టడానికి ఒప్పందం చేసుకున్నారు... వాటిని పట్టి చాలా దూరం అడవులలో వదిలి వేయడం జరుగుతుందని తాత్కాలికంగా వీటివల్ల ఉపశమనం కలుగుతుందని. కోతులు తక్కువైనప్పుడు మహిళలు బాటసారిలు. యువకులు చిన్న పిల్లల మీద. అవి దాడి చేయడం తగ్గుతుందని.. అన్నారు.. ఈ ఐదుగురిని ఇలాంటి మంచి కార్యక్రమం పూనుకున్న ఊరి కోసం సేవా కార్యక్రమం చేస్తున్న ఈ అయిదుగురని పలువురు గ్రామస్తులు మెచ్చుకున్నారు.. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమం తో పాటు ఊరికి ఉపయోగపడే మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడతామని పై ఐదుగురు తెలిపారు... పేద ఇంటి ఆడపిల్లల పెళ్లిళ్లకు. హాస్పటల్లో రక్తహీనత ఉన్నవారికి తమ వంతుగా సహాయం అందిస్తామని దేవి లక్ష్మీనరసయ్య. బుర్ర సదిగౌడ్. బూతగడ్డల కుమార్. అరికాల సత్తి.. తొగరి తిరుపతి తెలిపారు..

# బుగ్గజాతర ప్రాధాన్యత ప్రజలకు తెల్పడానికే ఈ పాదయాత్ర






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల గ్రామంలోని కోరిన కోరికలు తక్షణమే తీర్చే కొంగు బంగారం దక్షిణ కాశీగా పిలవబడే శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనానికి ఇబ్రహీంపట్నంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దర్శించుకుని శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి శివాలయంలో ఆ పరమ శివునికి అభిషేక కార్యక్రమం జరిపిన ఇబ్రహీంపట్నం యువత. ఇబ్రహీంపట్నం నుండి బుగ్గ రామలింగేశ్వరస్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి 22 కిలోమీటర్ల మేర ఖాళీ నడకన వెళ్లి సుమారు మూడున్నర గంటలు ప్రయాణించి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరిపి దర్శనం చేసుకోవడం జరిగింది. ఊరూరా, అడుగడుగునా పలువురు నాయకులు సన్నిహితులు స్వాగతాలు పలికారు. ఆరుట్ల గ్రామ పొలిమేర ప్రాంతంలో గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ నాయకులు మాధగొని జంగయ్య గౌడ్ పలువురు గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ అనంగళ్ల యాదయ్య కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పాదయాత్ర భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ తమ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం రామలింగేశ్వర స్వామి మహిమలు,జాతర విశిష్టత, సనాతన హిందూ ధర్మం గురించి దారి పొడవున ప్రజలకు తెలుపుతూ ముందుకు కదిలినట్లు తెలిపారు.ఈ పవిత్రమైన కార్తీకమాసంలో ఆ పరమశివుని భక్తిశ్రద్ధలతో నిత్యం దీపారాధన చేస్తూ ఆ బోళశంకరుని ఆశీస్సులు పొందాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు,రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరి జీవితం ఆనందమయంగా మారాలని సంకల్పం తీసుకున్న మిత్రులు ముత్యాల మహేందర్,సురమోని బాబు సాగర్, హనుమంతు సుదర్శన్,కాశమల్ల నర్సింగరావు,చెనమోని గోపాల్, పానుగంటి నరేందర్, పంది బుగ్గ రాములు, ముత్యాల సంతోష్, మారోజు యాదగిరి చారి, చీమల కృష్ణ యాదవ్ పాదయాత్ర చేసినట్టు తెలిపారు.

# రేషన్ దుకాణాలకు చెల్లించాల్సిన కమిషన్ డబ్బులు చెల్లించండి

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్ డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగమైన పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రతి మనిషికి చేరేలా విజయవంతం చేయడంలో రేషన్ డీలర్లు ప్రధాన పాత్ర వహిస్తున్నారని కానీ ప్రజా ప్రభుత్వం సీత కన్నుతో నిదరడం భావ్యం కాదని గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న కమిషన్ డబ్బులను వెంటనే రేషన్ డీలర్లకు చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఇప్పటికే రేషన్ డీలర్లు చాలీచాలని కమిషన్లతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న సన్న బియ్యాన్ని పేద ప్రజలకు అందించడంలో ఎక్కడ నిర్లక్ష్యం లేకుండా ఈ పథకాన్నీ విజయవంతం చేయడంలో వారి కృషి ఎనలేనిది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం ద్వారా అనేకమంది పేదల ఆకలి తీరుస్తున్న ఈ ప్రభుత్వం రేషన్ డీలర్ల ఆకలిని కూడా గుర్తించాలని వారికి రావాల్సిన కమిషన్ డబ్బులు కూడా ఎప్పటికప్పుడు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేయాల్సి వస్తుందని గౌతమ్ గోవర్ధన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు




# కస్టమర్లకు కేతకేశ్వర మొబైల్ బంపర్ బహుమతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో గల కేతకేశ్వర మొబైల్ షాప్ వారు దసరా, దీపావళి కస్టమర్లకు లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సీఐ శ్రీనివాస్ గౌడ్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎలక్ట్రిక్ స్కూటీ, రెండవ బహుమతి సైకిల్, మూడవ బహుమతి 10 సౌండ్ స్పీకర్లను, 10 ఇయర్ బర్డ్స్ లను, 40 మంది విజేతలకు నెక్ బ్యాండ్స్ లను, అన్ని రకాల బహుమతులను హెూప్ ఫౌండేషన్ చైర్మన్, గోల్డ్ మాన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి సిఐ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఫోన్ లను తక్కువ ధరలకు వినియోగించాలని సూచించారు. షాపు యజమాని దారం రాఘవేందర్ ను.. సీఐ శ్రీనివాస్ గౌడ్, కొండ విజయ్ అభినందించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఫెడరేషన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని శంకర్‌పల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలో తీసుకున్న తీర్మానాలను జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండా అంశాలుగా చేర్చుకొని సుదీర్ఘంగా వాటిపై చర్చించారు. మహాసభ తీర్మానాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న వారికి దక్కాల్సిన అక్రిడేషన్ కార్డులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద ఉన్న సరైన సమయంలో స్పందించి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అందించేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించే దిశగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 43 మందితో జిల్లా పూర్తి స్థాయి కమిటీని జిల్లా కార్యదర్శి మైల సైదులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కోశాధికారి శ్రీనివాస్ చారి, చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు సిహెచ్ రాజు, ప్రధాన కార్యదర్శి జై చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.

# నంది వనపర్తి లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య



**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** రైతుల పండించిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని డిసిసిబి చైర్మన్ కొత్త కురువ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి, చింతపట్ల గ్రామాల్లో వారంతా ముఖ్య అతిథులుగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రైతులు పండించిన పంట విషయంలో ఏ ఒక్కరు ఆందోళన చెందవద్దని చెప్పారు. రైతులు అనవసరంగా దళారుల్ని నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 బి గ్రేడ్ ధాన్యానికి 2,369 లభించనున్నట్లు చెప్పారు. రైతులు పండించిన పంటలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించే మద్దతు ధర పొందాలని చెప్పారు. రైతులకు మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు సదుపాయం కల్పించడమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉద్దేశం అన్నారు. రైతులు తమ పంటలు నేరుగా విక్రయించుకొని అవకాశం కలగడం ద్వారా మధ్యవర్తులు లేకుండా లాభం పొందాలని వారంతా చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నరసింహ ఎంపీడీవో రాధా రాణి, వ్యవసాయాధికారి రవినాథ్, ఏవో సంతోష్, ఏటీఎం రవీందర్, డ్వాక్రా మహిళలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, శ్రీనివాస్, కొంగళ్ళ జోగిరెడ్డి, నర్రే శ్రీశైలం, కారోబార్ నూకం మహేందర్, గోరటి వెంకటేష్, ముచ్చర్ల యాదగిరి, పంది సుధాకర్, బండి అలెగ్జాండర్, బర్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి ఎంపీడీవోకి సన్మానం

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (12 నవంబర్ 2025):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలానికి కొత్తగా వచ్చిన ఎంపీడీవో బి లక్ష్మప్ప అలాగే సూపర్డెంట్ రవీందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి కొమురవెల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచేలా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలారి కిషన్, రసులాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, ఎంపీఓ శ్రీనివాస వర్మ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### పూజసామాగ్రి,టెంకాయలు విక్రయించేందుకు

## బహిరంగ వేలం పాట

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు టెంకాయలు, పూజ సామాగ్రి విక్రయించేందుకు ఈ నెల 21న బహిరంగ వేలం పాట ఉంటుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి దేవరశెట్టి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొబ్బరి కాయలు,పూజ సామాగ్రి విక్రయించేందుకు టెండర్ ఉంటుందని,ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఒక గంట ముందు 5వేల రూపాయలు ధరావత్తు సొమ్ము నగదు రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని,అయితే వేలం దక్కించుకున్న వారు కాకుండా మిగతా సభ్యులందరికీ ధరావత్తు సొమ్ము వెంటనే తిరిగి ఇవ్వబడుతుందని అన్నారు.బహిరంగ వేలం పాట 21-11-25 న శుక్రవారం ఉంటుందని వేలం పాట కాలపరిమితి 01-12-25 నుండి 30-11-26 వరకు సంవత్సర కాలం ఉంటుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొన దల్చిన వ్యక్తులు మరిన్ని వివరాల కొరకు ఆలయ ఈవో అధికారి 9866142822 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా సాట్టి ఏడు వారాలు దొంగ మల్లన్న జాతర





**జగిత్యాల జిల్లా నవంబర్ 12 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం మల్లన్నపేట గ్రామము లో జాతర ఈ సంవత్సరమ అంగరంగ వైభవంగా జరుగును అని జాతరకు సంబందించిన వివరాలు తేదీలో 25-11-2025మంగళవారము రాత్రి స్వామి వారి కళ్యాణం26-11-2025బుధవారము దండివారము28-11-2025శుక్రవారము నాగవెల్లి30-11-2025ఆదివారము జాతర 03-12-2025బుధవారము జాతర 07-12-2025 ఆదివారము జాతర10-12-2025 బుధవారము జాతర14-12-2025ఆదివారము జాతర17-12-2025 బుధవారము జాతర 18-12-2025 గురువారము ఉ? 10-00 గం?లకు అతి ముఖ్యమైన పర్వదినములుగా ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మహన్యాసపూర్వక రుద్రాభిషేకం,చండిహవనము, పూర్ణాహుతి జాతర అత్యంత వైభవముగా జరుగును.ఈ జాతర ఉత్సవములో శ్రీ స్వామి వారిని దర్శించి తరించుటకు,జాతర ఉత్సవములు తిలకించుటకు వేలాది సంఖ్యతో భక్తులు వస్తారు అని వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నాం అని ఆలయ చెర్మన్ మారుతీ తెలిపారు.

## పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సురేష్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు దామెర సురేష్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా తిరుపతి లడ్డు బహుకరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ, తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉండాలని రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.






### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 12** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పుట్టినరోజు సందర్భంగా చేగుంట లో, మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వడ్ల నవీన్ కుమార్ ని మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించి, కేక్ కట్ చేయించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని వారు కాంగ్రెస్ పార్టీలో నిత్యం చురుకుగా పనిచేయాలని దినదినం ఉన్నంత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ %బాజ% సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరీ శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,దుబ్బాక నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్, కన్యారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు విఠల్ నాయక్,జెల్సింగ్ నాయక్,మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నవీన్ నాయక్,రాజేందర్ నాయక్,హరిచంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కొమురవెల్లి మల్లికార్జున స్వామికి కార్తీక దీపోత్సవం



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (12 నవంబర్ 2025):** కార్తీక దీపోత్సవం సందర్భంగా తేది 12 నవంబర్ 2025 కార్తీక బహుళ అష్టమి బుధవారం సందర్భముగా శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి మహ మండపంలో స్వామి వారికి కార్తీక దీపోత్సవం లో భాగముగా 23 వ రోజున నవగ్రహ స్తోత్ర పఠనం, కాలభైరవ అష్టకం పఠనం గావించి హరిద్రా లింగకృతిలో దీపకాలంకరణ గావించి దీపోత్సవం జరిపించడమైనది. ఈ కార్యక్రమములో గ్రామస్తులు, వివిధ ప్రాంతాముల నుండి వచ్చిన భక్తులు దీపోత్సవం లో పాల్గొని తరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులకు దీప ప్రమిదలు, పూజ సామాగ్రి సమకూర్చినారు. అనంతరం ఆలయ అర్చకులు దీపోత్సవం లో పాల్గొన్న సువాసినులకు ప్రసాద తాంబూలములను అందజేసి ఆశీర్వదించినారు.



### గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని

## వెంటనే చెల్లించాలి

**తిరుమలయపాలెం నవంబర్ 12 //మన సాక్షి గొంతుక న్యూస్//** గ్రామపంచాయతీ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వము ప్రమాద బీమా కింద పోస్టల్ ద్వారా 520 రూపాయలు ప్రతి సంవత్సరము కార్మికులకు చెల్లించటం జరుగుతుంది కానీ ఈ ప్రమాద బీమా బకాయి రెండు నెలలుగా చెల్లించటం లేదు దీనివలన ఏ ఉద్దేశంతో అయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిందో అది నీరు గారి పోతుందని బీమా బకాయి ఉన్నందువల్ల చనిపోయిన కార్మికులకు భీమ వర్తించటం లేదని ఇప్పటికైనా ఈ విషయంలో ప్రభుత్వం అధికారులు చొరవ అధికారులు తీసుకొని వెంటనే గ్రామపంచాయతీ వర్కర్స్ యొక్క పెండింగులో ఉన్న రెండు నెలల బీమా బకాయిని చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీరుద్దీన్ జిల్లా ఉపేందర్ వసపంగు వీరన్న గ్రామపంచాయతీ వర్కర్స్ ఎస్ కె పాష ఎస్ కె బషీర్ ఉప్పలయ్య ఎల్లయ్య శ్రీను గురవయ్య ఉపేందర్ సంగయ్య గోపి శ్యాము రవి తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు

# అంబరాన్ని తాకిన అభిమానం...

## అభిమానుల,నాయకుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు...




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తమ ప్రియతమ నాయకుడు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్యన అంగరంగ వైభవంగా, ఘనంగా జరిగాయి. బచ్చన్నపేట చౌరస్తాలో టపాసులు పేల్చి, భారీ ర్యాలీ నిర్వహించి కేకులు కట్ చేపించి అభిమానులు కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. బచ్చన్నపేట చౌరస్తా వద్ద మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ఆధ్వర్యంలో వారి జన్మదినం సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వహించి అభిమానాన్నిచాటుకున్నారు .బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడవటూర్ సిద్దేశ్వర స్వామి సన్నిధిలో బ్రాహ్మణ ఉత్తములచే ఆశీస్సులు అందించారు. సిద్దేశ్వర స్వామినీ దర్శించుకుని, బచ్చన్నపేట పాత బస్టాండ్ నుండి ర్యాలీగా కాంగ్రెస్ శ్రేణుల మధ్య చౌరస్తా చేరుకొని కాంగ్రెస్ కుటుంబ కార్యకర్తలు ఏర్పాటు చేసినటువంటి కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనివాస గార్డెన్లో జరిగిన సమావేశంలో కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. తన జన్మదిన వేడుకలు బచ్చన్నపేటలో జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, బచ్చన్నపేట మండలం ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జిల్లా సందీప్, జంగిటివిద్యనాథ్ , జిల్లా రాజేశ్వర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు,గిద్దెల రమేష్, ఇజ్జగిరి రాములు, డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సూత్రపు రామకృష్ణ, పెనువెల్లి వెంకన్న, నాయకులు జ్యోతిభాస్కర్, దతరపు నరేష్ , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కావ్యశ్రీ రెడ్డి ,మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ,కిసాన్ సెల్ నిదిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి ,పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి ,గుర్రపు బాలరాజ్, అంబల ఆగయ్య గౌడ్, కోక్కలకొండ బాబు, అఖిల్ మాల, సోషల్ మీడియా కన్వీనర్ కొంక కనకరాజ్, అన్ని గ్రామాల అధ్యక్షులు,మాజీ ఎంపిటీసీలు ,మాజీ సర్పంచులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.









## కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన పోతుల రాములు యాదవ్

మన సాక్షి గొంతుక జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడుకొమ్మూరు ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీనివాస ఫంక్షన్ హాల్లో వారికి శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజికవేత్త, పోతుల రాముల యాదవ్ తెలియజేయడం జరిగింది . వీరి వెంట కోక్కలకొండ బాబు, ఉత్తరపు లాజర్,దత్రపు నరేష్ ,రేణిగుంట సత్యనారాయణ ,నీలపాపయ్య, లింగయ్య ,శ్రీపతి అనిల్ కుమార్ , నర్మెట బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదం నశించాలి.. శాంతి వర్ధిల్లాలి

మన సాక్షి గొంతుక/ మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ఢిల్లీలో జరిగిన బాంబు దాడికి నిరసనగా బుధవారం బిజెపి మల్యాల మండల శాఖ, అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మృతులకు నివాళులర్పిస్తూ ఉగ్రవాదం నశించాలని ఉగ్రవాద దిష్టిబొమ్మ స్థానిక మల్యాల అంగడి బజార్లో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. కిల్లెటి రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. రాచర్ల రమేష్. ప్రసాద్. పొనుగంటి గౌతమ్. పన్నటి మల్లేష్. పంబాల గంగాధర్. హరీష్. శ్రీధర్ గౌడ్ జిల్లాల రమేష్ నక్కా ఆనందం. రమ. రుత్త కిషన్. సందీప్. హర్షవర్ధన్. ముత్యాల మధు. నీలం రవి. సంఘ శంకర్ గడ్డం నడిపి మల్లేశం. రాములు. బండారి రాజు. పులి సంకీర్త్. శ్రీధర్ గౌడ్. పొనుగంటి రాఘవేంద్ర. చంద్రశేఖర్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు...

మన సాక్షి గొంతుక / తొర్రూర్ నవంబర్ 12:తొర్రూరు పట్టణంలో పార్కింగ్ సమస్యలు తీవ్రంవరంగల్-ఖమ్మం జాతీయ రహదారి ఇరువైపుల వాహనాల పార్కింగ్తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పట్టణంలోని ప్రధాన రహదారిపై నిర్దిష్ట పార్కింగ్ స్థలాల లేమి కారణంగా రోజువారీగా రద్దీ పెరుగుతోంది.పట్టణంలో రహదారి పక్కన చిన్న చిన్న షాపులు, వ్యాపార సంస్థలు స్థాపించుకోవడంతో వాహనదారులు రహదారి మీదనే వాహనాలు నిలిపివేయాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. ఫలితంగా వాహన రాకపోకలు దెబ్బతింటున్నాయి, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తొర్రూర్ పట్టణం పై దృష్టి పెట్టి వ్యాపార సంస్థలను నియంత్రించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తొర్రూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉండటంతో పరిసర గ్రామాల ప్రజలు ప్రతిరోజూ పనుల నిమిత్తం పట్టణానికి వస్తుండటం ట్రాఫిక్ ఒత్తిడిని మరింత పెంచుతోంది.రోడ్ల విస్తరణ లేకపోవడం, సరైన పార్కింగ్ సదుపాయాలు లేని పరిస్థితుల్లో ప్రమాదాల అవకాశమూ ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం కోసం రోడ్డు విస్తరణతో పాటు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని ప్రజలు స్థానిక అధికారులను కోరుతున్నారు.

## సీఐటీయూ మండల కన్వీనర్ గా వశపంగు వీరన్న ఏకగ్రీవంగా ఎన్నిక

తిరుమలాయపాలెం నవంబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్// అని నూతనంగా ఎన్నిక కాబడిన సిఐటియు మండల కన్వీనర్ పసపంగు వీరన్న అన్నారు స్థానిక గజ్జల వెంకటయ్య భవనం లో ఆరు రంగాలకు సంబంధించిన కార్మికులందరూ మండల మహాసభను నిర్వహించుకున్నారు ఈ సభ ద్వారా సిఐటియు మండల కన్వీనర్ గా 27 మంది



సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడింది నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని ఇది సరియైన పద్ధతి కాదని ఇదే ధోరణి కార్మికుల పట్ల అవలంబిస్తే భవిష్యత్తులో కార్మికులను కూడగట్టి సమరశీల పోరాటాలకు సిద్ధం చేస్తామని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము లను హెచ్చరించారు ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన కార్మికుల వేతనాలు స్కీము వర్కర్ల వేతనాలు వెంటనే అమలుపరచాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరియు నూతనంగా ఎన్నుకున్న కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీరుద్దీన్ సిఐటియు జిల్లా నాయకులు మండల ఇన్చార్జి జిల్లా ఉపేందర్ గారు కార్మికులు పద్మ సారిక శ్వేత జయమ్మ ఎస్ కె పాషా ఉప్పలయ్య ఎస్ కె బషీర్ అంజయ్య ఉపేందర్ ఆంజనేయులు నాగేంద్ర లత సైదమ్మ మౌనిక సరస్వతీ శాంతమ్మ అశోకు ఉపేందర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిసాయి





-జిల్లా సహాయ కార్యదర్శిగా ఎలమోని స్వప్న
-జిల్లా సహా కార్యదర్శిగా చింతపట్ల ఎల్లేష్
-జిల్లా కమిటీ సభ్యులుగా పి జగన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లాలో కాటేదాన్ రాజేంద్ర నగర్ మండలం లో 2025 నవంబర్ 10,11 తేదీల్లో సిఐటియు 4 వ జిల్లా మహాసభలు విజయ వంతంగా ముగిసాయి, రెండవ రోజు టి, ఎల్ ఎం గార్డెన్ లో జరిగాయి. సిఐటియు 4వ జిల్లా మహా సభలో రెండవ సారి సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శిగా యెలామోని స్వప్న, నూతన జిల్లా సహాయ కార్య దర్శిగా చింత పట్ల ఎల్లేశ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా పి జెగన్ లను ఎన్నుకున్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీకి, మున్సిపల్ కార్మికులకు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజన కార్మికులు, భవన నిర్మాణ రంగం, ట్రాన్స్పోర్ట్, అమాలికార్మికులు, పరిశ్రమలో ఉన్నా వర్కర్స్,పాల డైరీ వర్కర్స్ కు మమ్ములను ఈ ప్రాంతంలో కార్మికుల హక్కుల కోసం పోరాటం చెయ్యాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఓబీ కమిటీకి మా మీద నమ్మకం తో పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం కార్మిక వర్గ చైతన్యంతో పని చేస్తామని, దేశంలో ఉన్నటువంటి ప్రజల సంపద మొత్తము బిజెపి ప్రభుత్వం 9 మంది బడా కార్పొరేటు పెట్టుబడి దారి సంస్థల కు బాధ్యతంగా అమ్మేస్తుంది, దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తా ఉంది, వీటన్నిటిని తిప్పి కొట్టడం కోసం కార్మికులను ఐక్యం చేసి ఉద్యమ పోరాటం చేస్తామని అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర రంగాలలో పని చేస్తున్న కార్మికులు, 75 రంగాలలో స్కీం వర్కర్స్ గా పనిచేస్తున్న కార్మికుల కోసం పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఉద్యోగుల పర్మినెంట్, ఉద్యోగ భద్రత వంటి ఇతరతర సమస్య ల కోసం పోరాటం చేస్తామని అన్నారు.




# ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా టీఎన్జీవోఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ అన్నారు.వారి అధ్యక్షతన బుధవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు చాలా రోజుల నుండి సరెండర్ బిల్స్,మెడికల్ బిల్స్ రాలేక ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా పిఆర్సి ని అమలు చేసి రానున్న డిఏ లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం 2026 సంవత్సరానికి గాను మెంబెర్ షిప్ డ్రైవ్ ప్రారంభించినారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ జిల్లా కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సభ్యుడు విధిగా సంవత్సరానికి ఒకసారి యూనియన్ సభ్యత్వాన్ని తీసుకోవాలని అందరు యూనిటీ గా ఉండాలని సంఘం కోసం పనిచేయాలని ఐక్యమత్యంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,కోశాధికారి హాఫిజ్,అసోసియేట్ అధ్యక్షులు రాజనర్సయ్య,ఉపాధ్యక్షులు సంపత్ కుమార్,రామ్ నర్సయ్య,ఉప్పలయ్య,స్టెల్లా, నాగార్జున,శ్రీధర్ బాబు, యాకుబ్ పాషా,అరుణ, యశోద,అరుణ,జ్యోతి,శారద, సిటీ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మధు, రమేష్,ఘనపూర్ అధ్యక్షులు చందర్,లింగాలఘనపూర్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్,శంకర్,పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు మహేష్,బచ్చన్నపేట అధ్యక్షులు యాదగిరి మరియు శ్రీనివాస్ రెడ్డి, స్వరూప,సుజాత,లక్ష్మి,చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ముగ్గురికి రిమాండ్...



**మన సాక్షి గొంతుక /తొర్రూరు, నవంబర్ 12:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన ఎస్సై జి ఉపేందర్.తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన శివార్ల ఎల్లమ్మ ఇంట్లో అక్టోబర్ 16న ఎల్లమ్మ కుటుంబ సభ్యులు వరంగల్‌కు బంధువులను ట్రైన్ ఎక్కించడానికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ. 1.90 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.ఈ ఘటనపై ఎల్లమ్మ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా,ముగ్గురు,అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాగా, విచారణలో వారు చేసిన దొంగతనాలను అంగీకరించగా, వెండి వస్తువులు మరియు జడ్చర్ల, పర్వతగిరి ప్రాంతాల్లో చోరీ చేసిన రాగి, ఇత్తడి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయినవారు పొన్నాల శివశంకర్,సత్యనారాయణపురం, (పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), తన్నీరు శివ (స్వరూప్ నగర్, ఉప్పల్, హైదరాబాద్), పొన్నాల రేణుక (సత్యనారాయణపురం, పాల్వంచ) అని పోలీసులు తెలిపారు.ముగ్గురినీ కోర్టులో హాజరు పరిచి ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్ కు తరలించడం జరిగిందని. తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపినారు.

# ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల మధ్య లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పించిన కవులు...



**మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 12:** తెలంగాణ జాతీయగీత కర్త అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తెలంగాణకు తీరని లోటు అని తెలంగాణ సామాజిక రచయితలు సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తొర్రూరు కవులు రచయితల ఆధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటం ఏర్పాటు చేసి పుష్పమాలలు వేసి అంజలి ఘటించి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. అక్షరాలకే మాటలు నేర్పిన ఆశు కవి అందెశ్రీ అని, చదువు లేకున్నప్పటికీ ఒక జ్ఞానిగా మారి సాహితీ లోకానికి ధృవతారగా వెలిగాడని, నిరాడంబర జీవితాన్ని గడిపాడని అకాల మరణం ఎంతో కలచి వేసింది అన్నారు. పెద్దమంగర ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ అందెశ్రీ ఒక దిక్కార కావ్యాన్ని దొరతనానికి ఎదిరించినవాడని కవి లోకానికి స్ఫూర్తిదాయకమని , విద్యార్థుల్లో కూడా ఎంతో చైతన్యం తీసుకువచ్చిన వాడని సామాజిక సాహితీవేత్త దొనికెన కుమారస్వామి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించిన అందెశ్రీ సాదాసీదాగా ఉన్న ఒక కూలి పని చేసుకునే అందెశ్రీ సరస్వతి మాత అనుగ్రహంతో శంకర్ మహరాజ్ దీవెనలతో కవిగా మారాడని, ఆయన జీవితంలో గొప్ప మలుపును తీసుకువచ్చి ఈరోజు ప్రపంచం గుర్తించే,వ్యక్తిగా,కీర్తింపబడ్డారని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని ,ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కవి రచయిత దర్శకుడు గట్టు నవీన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించిన కవి అందెశ్రీ ఎన్నో అద్భుతమైన పాటలను అందిస్తూనే సినిమాల్లో పాటల రచయితగా కూడా గుర్తింపబడ్డారని ఆయన లోటు తీర్చలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కవులు బాతుక బుచ్చి రామయ్య , నాళం శ్రీనివాస్, గాయకులు బుచ్చి రాములు కస్తూరి పూలేందర్,ఎండి అమీర్ ఉద్యమ నాయకులు రాయిశెట్టి ఉపేందర్, టిపిటిఎఫ్ నాయకులు సూరం ఉపేందర్ రెడ్డి, కొండం జనార్ధన్ తండా ప్రభాకర్,ఎం ఈ ఎఫ్ నాయకులు సోమారపు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి వద్ద నిరాశ్రయులకు అల్పాహారం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** పట్టణానికి చెందిన ఉల్లెంగల సాగర్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలో గాంధీ ఆసుపత్రి వద్ద నిరాశ్రయులకు అల్పాహారం అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్,ప్రధాన కార్యదర్శి వంగభీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో గత కొన్ని సంవత్సరాలుగా సందర్భం ఏదైనా కానీ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో అన్నదానం వస్త్రదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సాగర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ యువతకు స్ఫూర్తిదాయకంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు కోరారు.ఈ సేవ కార్యక్రమంలో ఆఫీస్ స్టాఫ్ సుధాకర్,సాయి, పవన్,ప్రశాంత్,నాగరాజు, మణికంఠ,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు



# నిత్యం ప్రజల్లోనే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల జిల్లా నవంబర్ 12 మనస్సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** గొల్లపెల్లి మండలం లోని పలు గ్రామాల్లో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈ మధ్యకాలంలో మృతి చెందిన వాళ్ళ విషయాన్ని తెలుసుకొని కుటుంబాలను పరామర్శించి వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎప్పటికి వారి కుటుంబలకు అండగా ఉంటుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపల్లి హనుమండ్లు, మారంపల్లి బాబు, గాదే వెంకట మాధవరావు,కచ్చు కొమరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మారం రాజశేఖర్, చెవుల రవీందర్,కలకోట సత్యం,నల్ల శ్యామ్, కోమల్ల జలంధర్, సామల వీరస్వామి, పొన్నగంటి రాజరత్నం, భోజనపు శ్రీనివాస్, అవరీ చందు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ భూములు కబ్జా చేసే ప్రయత్నం,అడ్డుకున్న సంఘస్తులు

## నిరసన వ్యక్తం చేసిన పాస్ట్రేట్ కమిటీ సభ్యులు



**తిరుమలాయపాలెం 12 నవంబర్ //మన సాక్షి గొంతుక న్యూస్//** దోర్నకల్ బిషప్ మినిస్ట్రీస్ పరిధిలోని సిఎస్ఐ భూములను కాపాడాలని కోరుతూ బిషప్ కే.పద్మారావు కాలనీ వాసులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.తిరుమలాయపాలెం మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయితీ శివారు మాధిరిపురం సిఎస్ఐ సంఘానికి చెందిన భూములను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి గతంలో కబ్జా చేసే ప్రయత్నం చేయగా సంఘస్తులు అడ్డుకున్నారు.అనంతరం ఇటీవల మరోసారి సంఘానికి సంబంధించిన సెయింట్ స్కూల్,హాస్టల్,కాసా భవనంతో పాటుగా వాటి తాలూకు భూముల పై కన్నేసిన జేసిబి సాయంతో మరోసారి కబ్జా చేసి ఆక్రమించే ప్రయత్నం చేయగా సంఘస్తులు,పాస్ట్రేట్ కమిటీ సభ్యులు అడ్డగించి తిరుగుబాటు చేయడంతో పరారయ్యాడు.ఈ సందర్భంగా సిఎస్ఐ పాస్ట్రేట్ కార్యదర్శి దారా వెంకటరత్నం మాట్లాడుతూ సుమారుగా తొంభై సంవత్సరాలుగా సిఎస్ఐ పరిధిలో ఉన్న భూములు 54 ప్లాట్లు ఉన్నట్లుగా దొంగ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు.ఎన్నో వేల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని ప్రయోజకులయ్యారని,సీఎస్ఐ చర్చి,కాసా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని,కొంత భూమిలో పలు పంటలు సాగు చేశారని,అలాంటి పవిత్రమైన భూములను కబ్జా చేయాలనుకోవడం దారుణమైన చర్య అని తెలిపారు.ఈ భూమిని ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే ఎంతటి వారైనా సరే వదిలే లేదని హెచ్చరించారు.సంఘ సభ్యులు,పాస్ట్రేట్ కమిటీ అందరూ ఉండి భూములను కాపాడుకుంటామని తెలియజేశారు.సంఘ సభ్యులు,విశ్వాసులతో కలిసి టెంట్ వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్ట్రేట్ కోశాధికారి పప్పుల మల్లేశం,కమిటీ సభ్యులు ఇర్రి కళ్యాణ్, బల్లెం సారిక, దాసరి శ్రీను, బెస్త సంజీవరావు, గొడిశాల వీరయ్య, తదితరులు పెద్ద ఎత్తున సంఘస్తులు పాల్గొన్నారు.



# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు.

తిరుమలాయపాలెం నవంబర్ 12 //మన సాక్షి గొంతుక న్యూస్//రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు జల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం కలకోట సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుంటే 500 రూపాయలు బోనస్ అదనంగా వస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్ జిపిఓ దీవెన సీసీ రాములమ్మ పోట్ల కిరణ్ జడల రమేష్ ఆర్ వెంకటరెడ్డి జిపిఓ దీవెన దడిదల వెంకన్న దివ్య శ్రీనివాస్ దడిదల రమేష్ అశోక్ నరేష్ లింగయ్య రవి గుర్రాల రాముడు కాడబోయిన శైలజ.మౌనిక. కలకోట సంపత్ కుమార్ వివోఏ లు తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం నవంబర్ 12 //మన సాక్షి గొంతుక న్యూస్//రైతాంగ సమస్యలు పరిష్కారం కై చలో ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 27 నుంచి 31 వరకి ఎడతెరిపి లేకుండా కురిసినటువంటి మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాని ఆదుకోవాలని నవంబర్. 13 న ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాని విజయవంతం చేయాలని జిల్లాలో ఉన్న రైతాంగాన్ని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బజ్జూరి .వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టపడి పనిచేసి పండించిన పంటలు చేతికి వచ్చిన సమయంలో మొంథా తుఫాను వలన వరి.పత్తి మొక్కజొన్న.మిర్చి. పంటలు దెబ్బతిన్నాయన్నారు. తుఫాను వలన దెబ్బతిన్న వరి ఎకరానికి 30,000. పత్తి. 50000.మిర్చి కి 50000.మొక్కజొన్న కి 27000. కూలిపోయిన ఇండ్లకు 50,000 ఇవ్వాలని. చనిపోయిన రైతులకు 25 లక్షలు ఇవ్వాలని. ఐకెపి సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటుచేసి తడిసినటువంటి పంటలను ప్రభుత్వ మద్దతు ధరతో ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు . చనిపోయిన పశువులకు 70 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు రెవెన్యూ. అగ్రికల్చర్ ఆఫీసర్లతో సమగ్ర సర్వే చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 13 వ తారీకున ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాతంగి రామస్వామి వై ప్రకాష్ కలకొండ సురేష్ శీలం సుదర్శన్ తోట అప్పారావు చెరుకుపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినిలు



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్కరీంనగర్ లోని జరిగిన నాలుగు పాఠశాల ల పోటీలో ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ పోటీలలో మల్యాల మండలానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినిలు పాల్గొని 3000 మీటర్లు పరుగు ఈవెంట్లో 17 సంవత్సరాల విభాగం లో తొమ్మిదో తరగతి చదువుతున్న ముత లాస్య పాల్గొని సిల్వర్ మెడల్ సాధించింది. అదేవిధంగా ఎనిమిదో తరగతి చదువుతున్న కల్లెడ చంద్రకళ 14 ఇయర్స్ బాలికల విభాగంలో డిస్కస్ త్రో ఈవెంట్లో పాల్గొని బంగారు పతకం సాధించింది. వీరు ఇద్దరు రంగారెడ్డి జిల్లాలో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెక్స్ పోటీల్లో ఈనెల 14, 15 మరియు 16 తేదీలలో తేదీలలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు పి నీరజ గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# జిల్లా ఆస్పత్రిలో మహా అన్నదానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో బుధవారం మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం తన వంతు ఆర్థిక సహాయం అందించినట్లు ఫౌండేషన్ టీం సభ్యులు తెలిపారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించిన బాల్దే సిద్దిలింగం కు ధన్యవాదాలు తెలియజేశారు.జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మీ మీ గ్రామంలో మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో ఇప్పుడున్న యువత ప్రజలు మానవత్వంతో నిరాశ్రయులకు అనాథలకు నిరుపేద కుటుంబాలకు అన్నదానం బియ్యం సరుకులు బట్టలు విద్యాదానం చేసి అండగా నిలవాలని సామాజిక సేవా కార్యక్రమంలో యువత ప్రజలు భాగస్వాములు కావాలని దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ నుండి ప్రముఖ యూట్యూబర్ పప్పుల నాగరాజు,జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి,పండుగ నరేష్, బింగి నరసింహులు, అప్పు,ఎండి అజిత్,ఉల్లెంగుల మణీ,గోరంతుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# బాదినేని రాజేందర్ జన్మదినోత్సవం

## సందర్భంగా ఘనంగా సన్మానించిన డా. పేట భాస్కర్

జగిత్యాల జిల్లా నవంబర్ 12 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ జడ్పీటిసి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాదినేని రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా తన నివాసంలో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, టిఎస్జేయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు.బుధవారం జగిత్యాలలోని తన నివాసంలో కలిసిన పేట భాస్కర్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు, బాదినేని రాజేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు నిర్వహించాలని అభిలషించారు..ఈ వేడుకలో టిఎస్జేయూ జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, తనుగుల అజేయ్, బి మల్లారెడ్డి, కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మేన శ్రీహరి, జిల్లా నాయకులు మాడపతి ప్రమోద్, జెంజురు గంగాధర్ , పి కుమార స్వామి, గంగాధర మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



# బస్సులో ఆకస్మికంగా మంటలు చెలరేగిన ఘటన

మెదక్ జిల్లా నార్సింగి పట్టణ కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే బడి పిల్లలను విడిచి పెట్టిన అనంతరం బస్సు డ్రైవర్ బుధవారం సాయంత్రం కూడా బస్సును వేణు గోపాల స్వామి ఆలయం పక్కనున్న ఖాళీ స్థలంలో నిలిపి వెళ్ళిపోయాడు. సాయంత్రం దాదాపు 7 గం. ప్రాంతంలో బస్సులో నుంచి పొగలు, మంటలు రావడం గమనించిన స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తూ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలిపారు. స్థానిక ఎస్ఐ బీమరి సృజన వెంటనే రామాయంపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్ని మాపక వాహనం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేసింది. బ్యాటరీ లో సమస్య వల్ల షార్ట్ సర్క్యూట్ జరగడం తో ప్రమాదం జరిగినట్లు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ప్రాథమిక అంచనా కు వచ్చారు. ఈ సంఘటనలో బస్సు లోపలి భాగం, సీట్లు పూర్తిగా దగ్ధమయి భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. అదృష్టవ శాత్తు మంటలు డీజిల్ ట్యాంక్ కు అంటుకోకపోవడం తో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు. మంటలను ఆర్పడం లో లీడింగ్ ఫైర్ ఫైటర్ ప్రవీణ్ కుమార్, నవీన్ గౌడ్, బాబు, శంకర్ లు పాల్గొన్నారు.

# జిల్లా మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా సంకటి రమేష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా గుర్రంపోడు మోడల్ స్కూల్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న చేపూరు గ్రామానికి చెందిన సంకటి రమేష్ ఫిజికల్ డైరెక్టర్లు, నైట్ వాచ్‌మెన్‌లు , ఆఫీస్ అటెండర్లు తరపున ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతానని, గత ఏడు నెలలుగా (సెప్టెంబర్ 2025 నాటికి ఆరు నెలలు) జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారని,కుటుంబ పోషణ భారంగా మారిందని, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, నిత్యావసరాలు కూడా భరించలేని దుస్థితి ఏర్పడిందని వాపోయారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమ పెండింగ్ జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు నేరం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 12బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన సదస్సు రామయంపేట సిడిపిఓ స్వరూప రాణి ఆధ్వర్యంలో బుధవారం నాడు చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు, సీ డి పి ఓ స్వరూప రాణి మరియు ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బాల్య వివాహాలు నేరం అని భారత శిక్షస్మృతి (ఐపిసి) 1860 లోని 375వ సెక్షన్ లో పేర్కొనబడింది బాల్య వివాహాలను నిరోధించడానికి మరియు బాల్య వివాహాలకు సంబంధించిన నేరాలను శిక్షించడానికి ఈ చట్టం రూపొందించబడింది,బాల్య వివాహం అంటే ఏమిటి,బాల్య వివాహం అంటే 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బాలుడు మరియు 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బాలిక యొక్క వివాహం,బాల్య వివాహాలు చట్ట విరుద్ధం మరియు ఇది ఒక నేరం,బాల్య వివాహాలకు సంబంధించిన నేరాలు, బాల్య వివాహం జరిపించడం, బాల్య వివాహనికి సహకరించడం, బాల్య వివాహాలకు సంబంధించిన శిక్షలు బాల్య వివాహాలు జరిపినట్లయితే 2 సంవత్సరాలు జైలు శిక్ష 100,000 రూపాయలు జరిమానా, బాల్య వివాహాలు చట్ట నిత్య నేరం బాల్యనీ రక్షించండి విద్యను ప్రోత్సహించండి బాలికలను శక్తివంతం చేయండి అని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ. స్వరూప రాణి, ఎమ్మార్వో శివ ప్రసాద్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, ఎంపీడీవో చెన్నారెడ్డి, సూపర్వైజర్, షైనీ సువర్ణ, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి ఆయలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు,



# పశువులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని,పశువులను కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలం, బసిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆవులకు,గేదెలకు సుమారు 310 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల 15వ తేదీ నుంచి రేపటి రోజు 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగ ప్రసాద్, జూనియర్ వెటర్నరీ అధికారి ఎండి నజిరుద్దీన్. లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎం శ్రీధర్, బాబు గోపాల మిత్రులు వై ఆంజనేయులు ,విజయ డైరీ చైర్మన్ ఎద్దు ఆంజనేయులు, సెక్రెటరీ కే బిక్షపతి ,పాడి రైతులు వి లింగారెడ్డి, ఆర్ అయ్యాలం ఆర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.